# ప్రజాశక్తి

ఆదివారం 9 మార్చి 2025 8 పేజీలు





గుంటూరు



పల్నాడు



గుంటూరులోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు



పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద ఐద్వా, ప్రజా సంఘాల నివాళి

# మహిళా సాధికారతతోనే సమాజ పురోగతి

**అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో వక్తలు - పలువురికి ఘన సత్కారం**


వార్తలు లోపలి పేజీల్లో


# పది పరీక్షలకు పక్కా ప్రణాళిక

- మెరుగైన ఫలితాల సాధనకు అధికారుల చర్యలు
- సిలబస్ మార్పు నేపథ్యంలో ప్రత్యేక దృష్టి
- హాజరు కానున్న 30,140 మంది విద్యార్థులు



ప్రజాశక్తి-గుంటూరు

ఈనెల 17వ తేదీ నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతేడాది కంటే మెరుగైన ఫలితాల సాధించాలని అధికారులు కృషి చేస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి సిలబస్ పూర్తిగా మారిన నేపథ్యంలో విద్యార్థులపై కొంత ఒత్తిడి పెరిగింది. కొత్త సిలబస్ వల్ల ఏయే భాగాల నుండి ఎక్కువగా ప్రశ్నలు వస్తాయనే అంచనాకు అవకాశం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యేలా వారి సామర్థ్యాలకు అనుగుణంగా పరీక్షలకు సిద్ధం చేసేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుంది. ఒత్తిడిని వదిలి ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు, సైకాలజిస్టులు సూచిస్తున్నారు.

విభజిత గుంటూరు జిల్లాలో 150 పరీక్షా కేంద్రాల్లో 30,140 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈనెల 3వ తేదీ నుండి రోజుకు ఒక సబ్జెక్టుపై గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టు పుస్తకాలతో పాటు జిల్లా ప్రజాపరిషత్ అందించిన 'విద్యాజ్యోతి' పుస్తకం సాయంతోనూ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్లిప్ టెస్టులు నిర్వహించారు. సి, డి గ్రేడుల్లో ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి తర్ఫీదు ఇస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ఇన్‌ఛార్జిలు, ఎంఇఒలు, ఆపై


▶ 2లో


## వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్..

ఈ ఏడాది కొత్తగా వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం పాఠశాల విద్యాశాఖ కల్పించింది. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులు చెల్లించలేదని హాల్ టిక్కెట్లు నిలిపివేయాన్ని నిరోధించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చింది. 9552300009 నంబర్‌కు హాయ్ అని మెస్సేజ్ పంపించటం ద్వారా సేవలను వినియోగించుకోవచ్చు.

## విద్యార్థులు ఒత్తిడికి గురవ్వొద్దు

**సి.వి.రేణుక, జిల్లా విద్యాశాఖ అధికారి**



విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. బెంచీలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉన్నాయి. అటువంటి పాఠశాలలనే పరీక్షా కేంద్రాలకు ఎంపిక చేశాం. ఎక్కడా అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాము. ముఖ్యంగా విద్యార్థులు ఉన్న సమయాన్ని వినియోగించుకొని పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి. పరీక్షల పట్ల భయాన్ని వదిలి ప్రశాంతంగా రాయాలి. ఒత్తిడి గురవుతున్నట్లు అనిపిస్తే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం తీసుకొని దానిని అధిగమించే ప్రయత్నం చేయాలి.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున

# అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ మోసం

**సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజి**

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ వారికి మేలు చేసేది కాదని, దగా చేసేది అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మహిళలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ మేరకు నేతాజి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గత నెల రోజులుగా ప్రచారం చేసుకుందని తీరా 7వ తేదీన విడుదల చేసిన జిఒ ఒక బూటకం అని అన్నారు. రిటైర్మెంట్ పరిహారం అంగన్‌వాడీ టీచర్లకు రూ.50వేలు, హెల్పర్లకు రూ.20 వేలు గత అనేక సంవత్సరాలుగా ఇస్తున్నారని, గత ప్రభుత్వ హాయంలో ఈ సర్వీసు పరిహారం సరిపోదని, పెంచాలని 42 రోజుల సమ్మె చేపట్టారన్నారు. పోరాటం మధ్యలో ఉండగానే గత ప్రభుత్వం రూ.50వేలను లక్ష రూపాయలకు, రూ.20వేలను రూ.40వేలకు పెంచుతూ జిఒ ఇచ్చిందన్నారు. ఈజిఒను అంగన్‌వాడీలు అంగీకరించకుండా పోరాటం కొనసాగించారని తెలిపారు. ఈ క్రమంలో సమ్మె ముగింపు సందర్భంగా ప్రభుత్వంతో జరిగిన ఒప్పందంలో టీచర్లకు రూ.1.20 లక్షలు, హెల్పర్లకు రూ.60వేలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వటానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. దాని ప్రకారం జిఒ ఇవ్వాల్సి ఉందన్నారు. అంగన్‌వా డీలు గ్రాట్యుటీ పొందటానికి అర్హులని సుప్రీం కోర్టు కూడా తీర్పు ఇచ్చిందన్నారు. గ్రాట్యుటీ అంటే ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన తర్వాత రాజీనామా చేసినా, చనిపోయినా, ఇతర ఏకారణాలతోనైనా సర్వీసు నుండి మానుకుంటే ఒక్కొక్క సంవత్సరానికి 15 రోజుల చొప్పున ఆఖరి నెల జీతం ఎంత పొందుతున్నారో అంత గ్రాట్యుటీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన జిఒ అన్యాయంగా ఉందన్నారు. 62 ఏళ్లు పూర్తి అయితేనే గ్రాట్యుటీ ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. అది కూడా వర్కర్లకు రూ.1లక్ష, హెల్పర్లకు రూ.40వేలు మాత్రమే ప్రకటించారన్నారు. 62 ఏళ్లకు ఒక్క రోజు తగ్గినా గ్రాట్యుటీ రాదన్నారు. తక్షణమే ఈ జిఒను ఉపసంహరించుకొని, సమ్మె ఒప్పందం ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



**రంజాన్ సమయాలు**

ఇఫ్తార్ : 6.22 (ఆదివారం - సాయంత్రం)

సహర్ : 5.04 (సోమవారం - ఉదయం)

# 12న ఉపాధి హామీ కూలీల చలో విజయవాడ

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధన కోసం 12న విజయవాడలో జరిగే మహాధర్నాలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు పిలుపునిచ్చారు. మండలంలోని మంచికలపూడిలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జెట్టి బాలరాజు, ఈమని అప్పారావు, నాయకులు వై.బ్రమేశ్వరరావు శనివారం సందర్శించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వంద రోజులు ఉపాధి హామీ పని పూర్తి చేసుకున్న వారికి అదనంగా పని దినాలు కల్పించాలని, జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికీ పని చూపాలని, సమ్మర్ అలవెన్స్, పే స్లిప్పులు, పెండింగ్ వేతనాలు వెంటనే


▶ 2లో




మూడు వంతెనలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

# మూడు వంతెనలు పున: ప్రారంభం

- ఏప్రిల్‌లో శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు
- ఏడాదిలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి
- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో పలు అభివృద్ధి పనులను కేంద్ర గ్రామీణాభావృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. ఆరేళ్లుగా నిలిచిపోయిన నందివెలుగు బ్రిడ్జి పనుల పూర్తికి కేంద్రం నుంచి రూ.36 కోట్లు మంజూరు


▶ 2లో


లోకదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి మహమ్మద్ ఇస్రత్ ఫాతిమా

## జాతీయ లోక్ అదాలత్‌లో 3027 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ వై.వి.ఎస్.బి.జి పార్థసారధి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా జరిగిన ఈ జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లాలోని వివిధ న్యాయస్థానాలలో పెండింగ్ ఉన్న రాజీ పడదగిన కేసులు పరిష్కరించారు. కడపటి సమాచారం అందే సమయానికి సివిల్ కేసులు 388, క్రిమినల్ కేసులు 2531, ప్రీ - లిటిగేషన్ కేసులు 108 మొత్తం 3027 కేసులు పరిష్కారం అయ్యాయి. పరిష్కారమైన కేసుల విలువ మొత్తం రూ..11,49,01,747లు ఉంటుంది. ఈ జాతీయ లోక్ అదాలత్ ఫిజికల్, వర్చ్యువల్ పద్ధతిలో నిర్వహణకు సహకరించిన న్యాయవాదులకు, పోలీస్ సిబ్బందికి, ప్రభుత్వ సంస్థలకు కక్షి దారులకు, సిబ్బందికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి కె.నీలిమ

## సమాజానికి మహిళా సాధికారత అవసరం

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

గుంటూరు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి కె.నీలిమ హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారత సమాజానికి అవసరమని, దీనివల్ల సమాజం అభివృద్ధి చెందటమే కాక మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు ఉండాలని చెప్పారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ అధ్యక్షత వహించగా ప్యానల్ న్యాయవాదులు ఝాన్సీ, కట్టా కాళిదాసు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## 'పది' పరీక్షలకు పక్కా ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. విద్యాజ్యోతి పుస్తకాలతోపాటు సాయంత్రం స్టడీ అవర్స్‌లో అల్పాహారం కూడా ఏర్పాటు చేశారు.

పరీక్షా కేంద్రాలలో బెంచీలు, తాగునీరు, విద్యుత్, సరైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు డిఇఒ తెలిపారు. రెగ్యులర్ పరీక్షలతోపాటు, మరో 21 పరీక్షా కేంద్రాల్లో దూర విద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. గుంటూరు 2023లో 77.4 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 6వ స్థానం, గతేడాది 88.14 శాతంతో 16వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని అధికారులు పనిచేస్తున్నారు.గత అనుభవాల దృష్ట్యా జిల్లాలోని చినకాకాని, పచ్చలతాడిపర్రు, కొల్లిపర, పొన్నెకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, పేరేచర్ల యాపిల్ స్కూల్లో సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. 15 రూట్ల ద్వారా ప్రశ్నాపత్రాల పంపిణీకి అధికారుల్ని నియమించి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# మూడు వంతెనలు పున: ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేయించినందుకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి సత్కరించారు. అనంతరం డొంకరోడ్డులోని మూడు వంతెనల రైల్వే బ్రిడ్జి పనులను మంత్రి ప్రారంభించారు. దాదాపు నాలుగు నెలల తరువాత ఈ మార్గంలో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నందివెలుగు బ్రిడ్జి పనులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని, శంకర్ విలాస్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వచ్చేనెల ప్రారంభిస్తామని తెలిపారు. మూడు వంతెనల దగ్గర గతంలో ఉన్న రెండు ట్రాక్‌లను రూ.5.50 కోట్లతో నాలుగు ట్రాక్‌లు చేయగా ఈ ప్రాంతంలో ఇక డ్రెయినేజీ సమస్య ఉండబోదన్నారు. మూడు వంతెనల ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులు రోడ్డు విస్తరణకు స్థానిక ప్రార్థన మందిరాల మతపెద్దలు, ప్రజలు సహకరించాలని కోరారు. నగరంలో ఇప్పటికే పలు దేవాలయాలు, చర్చిలు, మసీదులు, విగ్రహాల వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని, అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యనూ పరిష్కరిస్తామన్నారు. కమిషనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ శంకర్ విలాస్, పెద పలకలూరు, గడ్డిపాడు వద్ద ఆర్‌వోబీలు మంజూరయ్యాయని, రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల్లో పెనుమార్పుల ద్వారా గుంటూరును కార్పొరేట్ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు - పశ్చిమ నియోజకవర్గాలకు ప్రధానమైన వారధి అయిన మూడు వంతెనల రోడ్డును పూర్తి స్థాయిలో విస్తరణ, అభివృద్ధి అవసరమని, పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఏ.పి టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఏ.పి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకరరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జీఎంసి ఎస్ఇ నాగమల్లేశ్వరరావు, ఇఇ సుందర రామిరెడ్డి, సిపి రాంబాబు, కార్పొరేటర్లు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.


నందివెలుగు బ్రిడ్జి వద్ద స్థానికులతో మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, నశీర్ అహ్మద్

## 12న ఉపాధి హామీ కూలీల చలో విజయవాడ

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాలని కోరారు. ఉపాధి మేట్లకు రూ.5 పారితోషికం ఇవ్వాలని, వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం, గ్యాస్ బండ అందించాలని, ఉపాధి పనికి వెళ్లిన సందర్భంలో ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, రెండెకరాల భూమి ఇవ్వాలన్నారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు, మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షల నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎస్సీ కాలనీకి రెండెకరాల శ్మశాన స్థలం కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వీరు నిత్యం


మంచికలపూడిలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న అప్పారావు

పొట్టకూటి కోసం ఆటో కార్మికులుగా, భవన నిర్మాణ కార్మికులుగా చేస్తున్నారని చెప్పారు. వీరిలో డిగ్రీ, పీజీ చేసిన వారు కూడా ఉన్నారని, ఆ పనుల్లోనూ పోటీ పెరిగి చేతినిండా పని దొరక్క సుదూర ప్రాంతాలకు వలస పోతున్నారని తెలిపారు. ఈ క్రమంలో ప్రమాదాలకు గురై పలువురు మరణిస్తున్న సందర్భాలు కూడా గుంటూరు జిల్లాతోపాటు పల్నాడు, అనంతపురం, సత్యసాయి, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి ఎక్కడికక్కడ గ్రామాల్లోనే పనులు చూపాల్సిన కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి నిధులు తగ్గించిందని విమర్శించారు. మరోవైపు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేసి పేదల పొట్ట గొడుతోందన్నారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని ధర్నాచౌక్‌లో 12న ఉదయం 10 గంటలకు జరిగే ధర్నాకు కూలీలు, పేదలు భారీగా తరలిరావాలన్నారు.




## ప్రాంగణ ఎంపికల్లో ఎఎం రెడ్డి ఫార్మసీ విద్యార్థినులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలోని ఎఎంరెడ్డి స్మారక పార్మసి కళాశాలలో శనివారం దివిస్ ఫార్మా లాబరేటరీస్ ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. 80 మంది ఫార్మసీ విద్యార్థినులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొనగా వారిలో 20 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తమ కళాశాలలో ప్రఖ్యాత కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు. తమ విద్యార్థులకు 100 శాతం ఉపాధి అవకాశాలే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ రావు, దివిస్ సంస్థ పర్సనల్ మరియు అడ్మినిస్ట్రేషన్ ప్రతినిధి జె.శివకృష్ణ, హ్యూమన్ రిసోర్స్ అధికారి రామకృష్ణ, కళాశాల ప్లేస్మెంట్స్ అధికారులు డాక్టర్ డి.అశోక్‌రెడ్డి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## 'ఆమెకు' స్వేచ్ఛనిస్తే సత్తా చాటుతారు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. పలువురు మహిళలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆమెకు స్వేచ్ఛనిస్తే పనిలో సత్తా చాటుతారన్నారు. మన దేశ రాష్ట్రపతిగా ద్రౌపదిముర్ము సేవలు అందిస్తుండగా గతంలో ప్రతిభాపాటిల్ సేవలందించారని, తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రిగా షీలా దీక్షిత్, దేశంలో మమతా బెనర్జీ, మాయావతి, జయలలితలు కూడా ముఖ్యమంత్రులుగా పనిచేసి పాలనలో వారి ప్రతిభను చాటారని అన్నారు.



## 12న ఫీజు పోరు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఈనెల 12న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నట్టు వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు కట్టి పెట్టాలన్నారు. శనివారం గుంటూరులోని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన విద్యార్థి సంఘాల నాయకులతో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేయడం వల్ల విద్యార్థులు చదువులు ఆపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని పర్యవసానం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. పిల్లల ఫీజులకు అవసరమైనంత డబ్బులు లేక తల్లిదండ్రులు అప్పులు చేయడం జరుగుతోందన్నారు.



## నాదెండ్లలో పి4 సర్వే

ప్రజాశక్తి - నాదెండ్ల

పి4 సర్వేలో భాగంగా శనివారం మండల కేంద్రమైన నాదెండ్లలో ప్రజల నుండి వివరాలు నమోదు చేశారు. ఎంపిడిఒ స్వరూప రాణి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడీ, డిజిటల్ అసిస్టెంట్ ఈశ్వర్ యాదవ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు


## ఎఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో మహిళా దినోత్సవం

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా** మహిళలు పురుషులతో సమానంగా పురోగమిస్తున్నప్పటికి ఆడపిల్ల అని తెలియగానే గర్భంలోనే చిదిమేస్తున్నారని ఏఎంరెడ్డి స్మారక కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి అన్నారు. విద్యార్థినిలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.

## రూ 37.48 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

అనారోగ్యాలపాలై ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం నరసరావుపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు రూ 37.48 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల అభివద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. రానున్న రోజులలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా రంగాలలో మెరుగైన సేవలు అందించేందుకు కషి చేస్తుందన్నారు. నియోజవర్గ ప్రజలు ప్రమాదాలకు గురైనా, అనారోగ్యాలపాలైనా వారు కుల, మత రాజకీయాలకతీతంగా మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రులలో చికిత్స అప్పులు కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ది పొందాలన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

## ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి, లింకు డాక్యుమెంట్స్ నెం.8297/2012, 6566/2006, 1119/1982

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, డోలాస్ నగర్, డోర్ నెం:14సి-1592 రు వాస్తవ్యులు అయిన ఈపూరి విలియం కేరి గారి కుమారుడు **ఈపూరి ప్రకాశరావు**, వయస్సు 69 సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ **ఈపూరి ప్రకాశరావు గారు ది.29-11-2016 న రాజమండ్రి కాపురస్తులు ఇర్లపాటి బంగారయ్య గారి కుమారుడు నాగేశ్వరరావు గారి వద్ద నుంచి** మంగళగిరి మండలం, నవులూరు శివారు, యర్రబాలెం గ్రామం నందు గల స్థలం కొనుగోలు చేసినాడు. సదరాస్తి లింకు డాక్యుమెంట్ నెం 1) 8297/ 2012ను ది.14-09-2012 వ 2) 6566/ 2006 ను ది.13-10-2006, 3) 1119/ 1982 ను ది.11-03-1982 జీరాక్స్ తీసుకొను నిమిత్తం వెళ్ళుతుండగా శర్మదాబా, యర్రబాలెం వద్ద ఆగిచుసుకొనగా లింక్ డాక్యుమెంట్స్ మొత్తం పోయినవి. సదరు లింక్ డాక్యుమెంట్ నెం. 1) 8297/ 2012 ను ది.14-09-2012 వ 2) 6566/2006 ను ది.13-10-2006, 3) 1119/ 1982 ను ది. 11-03-1982 తేదిన శ్రీ యస్.ఆర్.ఓ మంగళగిరి కార్యాలయంలో రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్స్ కోసం ఎంత వెతికినను దొరకలేదు.

**షెడ్యూలు:-** గుంటూరు డి॥ మంగళగిరి సబ్-డివిలాకా మంగళగిరి మండలం, యర్రబాలెం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన నవులూరు శివారు యర్రబాలెం గ్రామ సర్వే నెం.693/3 రు య 1-60 లు, సర్వే నెం.693/4 రు య2-04 సెంట్లు వెరసి య.3-64 సెంట్ల దాఖలా య.1-82 సెంట్ల మింజుమలె నాకు పూర్తి హక్కు కలిగి ఈరోజున నేను మీకు విక్రయించిన యర్రబాలెం గ్రామం డోర్ నెం.2-137రు సమీపమున గల ప్లాటు నెం.22రు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:-

తూర్పు:- ప్లాటు నెం.27రు స్థలం హద్దు అ48-00లు
దక్షిణం:-ప్లాటు నెం.21రు స్థలం హద్దు అ65-00లు
పడమర:-అ.18లు వెడల్పు గల అందరి జాయింటు రోడ్డు హద్దు అ48-00లు
ఉత్తరం:- ప్లాటు నెం.23రు స్థలం హద్దు అ65-00లు

ఈహద్దుల మధ్య చ.గ.346 లు లేక చ.మీ.290-64ర్లు ఖాళీ నివేశన స్థలం మాత్రం.

కావున సదరు లింకు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రెస్సనకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో తగు చర్యలకు మీరే బాధ్యులు అగుదురు.

మంగళగిరి,
తారీఖు : 07-03-2025

**బుల్లా చందు, B.Tech, B.L.**
**బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B**
**అడ్వకేట్ & నోటరి,**
**గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్**
**డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,**
**మంగళగిరి, గుంటూరు జిల్లా,**
**సెల్ : 9394076578**

## యిర్మియా మరణం వామపక్షాలకు తీరని లోటు

### సంస్మరణ సభలో ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

సిపిఐ కార్యదర్శి యిర్మీయా మరణం వామ పక్షాలకు తీరనిలోటని సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో కవి కోకిల శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యిర్మీయా సంస్మరణ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వామపక్ష నాయకుడిగా, ఆనంద్ ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ గా ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఈ సంస్మరణ సభకు ఏఎన్ఆర్ జక్కం అధ్యక్షత వహించారు. కార్యక్రమం లో సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య, కాంగ్రెస్ నాయకులు దాసరి జ్ఞాన రాజ్ పాల్, దళిత మహాసభ రాష్ట్ర నాయకులు కొరబండి అంథోని, టీచర్ మాతంగి సాంబశివరావు, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ యమ్ సుభాని, న్యాయవాది శ్రీనివాస బాబు, గుజ్జర్లపూడి జాన్ బాబు, జయకుమార్, సురేష్ బాబు,గుర్రం అనిల్ జోసెఫ్,ప్రేమకుమార్, ప్రసాద్ పోతురాజు, సరికొండ రమాదేవిపాల్గొని యిర్మీయా చిత్రపటానికి నివాళులు తెలిపారు.

మాట్లాడుతున్న పిన్నమనేని పాములయ్య



**IN THE COURT OF THE 5TH ADDL. DISTRICT JUDGE: GUNTUR**
**OS. No 172/2023**

Between:
Venigalla Praveen S/o Late Siva Rama Krishna Prasad Represented by his power of attorney holder Kodali Ram Prasad
... Plaintiff
AND
Inabathini Koteswaramma & 14 Others
....Defendants

**NOTICE**

**D8.** Rajeti Surya Deepak Sidharth S/o Venkateswarlu, R/o Door No. 25-14-45, 10/2, Srinivasaraothota, Guntur city, Guntur.
**D15.** Challagali Rahelamma W/o Ananda Balaraju R/o Door No. 77-25-1/8, Water tank Road, Santhinagar, Vijayawada, NTR District.

పై నెంబర్ డిక్లరేషన్ దావాను వాది మీ పైన మరియు ఇతరుల పైన దాఖలుజేయగా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా నిరాకరించుచున్నారు గాన మీ యొక్క నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ది 25-03-2025 తేదికి వాయిదా వేసినారు గాన ఆ రోజు అనగా ది 25-03-2025 ఉదయం గం 10.30 ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది లేని యెడల మీ పరోక్షమందు విచారించి, తీర్మానించెదరని మీకు యిందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా:-25-03-2025
గుంటూరు
తేదీ:07-03-2025

**ఇట్లు,**
**కటకంశెట్టి శ్రీనివాసరావు, (అడ్వకేట్)**
**GF3, రత్న టవర్స్,**
**18 /1, అరండల్ పేట, గుంటూరు,**
**మొబైల్ నెంబర్: 9440632721**

## ఆటోను ఢీకొట్టిన వాహనం... వ్యవసాయ కూలీలకు గాయాలు



ప్రమాదానికి గురైన ఆటో

**ప్రజాశక్తి - యడ్లపాడు**

మండల కేంద్రమైన ఎడ్లపాడు పరిధిలో శనివారం ఉదయం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీలను తీసుకెళ్తున్న ప్యాసింజర్ ఆటోను గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ఘటన 16 నెంబర్ జాతీయ రహదారిపై, ఉపవాగు వద్ద జరిగింది. ఆటో ధ్వంసమయింది. అందులో ప్రయాణిస్తున్న కూలీలు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను చికిత్స కోసం చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ఐదుగురిని నరసరావుపేట జిల్లా ఆసుపత్రికి, మరొకరిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రేషన్ దుకాణాల్లో తనిఖీ

**ప్రజాశక్తి-ఈపూరు**

మండలంలోని చిట్టాపురం రేషన్ షాప్ నెంబర్ 7,బొగ్గరం రేషన్ షాప్ నెంబర్ 5 లో శనివారం సిఎస్ డిటి సిహెచ్ మురళీధరరావు తనిఖీ చేశారు. దుకాణంలోని బియ్యం, పంచదార, అంగన్వాడి కేంద్రం, మధ్యాహ్న భోజన పథకంకు సంబంధించి బియ్యం నిల్వలను వ్యత్యాసాలను తనిఖీ చేయగా అన్ని సక్రమంగానే ఉన్నట్లు తెలిపారు.



మజ్జిగ పంపిణీ ప్రారంభిస్తున్న జియావుద్దీన్

## కోర్టు ఆవరణంలో మజ్జిగ ఏర్పాటు

**ప్రజాశక్తి - గుంటూరు లీగల్**

గుంటూరు జిల్లా కోర్టు ఆవరణలో గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాది మధిర నాగేశ్వరరావు శనివారం జరిగిన లోకదాలత్తులో కేసులు పరిష్కారం చేసుకొనడానికి వచ్చిన కక్షదారుల కోసం ఉచిత మజ్జిగ ఏర్పాటు చేశారు.గుంటూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జియావుద్దీన్ మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన న్యాయవాది నాగేశ్వరరావును గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందించారు.



బస్సును ప్రారంభించిన అనంతరం ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే

## నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే అరవిందబాబు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

నరసరావుపేట పల్నాడు జిల్లా కేంద్రంగా ఆవిర్భావం అనంతరం రాకపోకలు పెరగడంతో ప్రయాణికుల సౌకర్యార్థం నరసరావుపేట డిపో నుండి ఇటీవల కొన్ని నూతన సర్వీసులు ఏర్పాటు చేశామని తాజాగా నరసరావుపేట నుండి గుంటూరు వెళ్లేందుకు ప్రయాణికుల సౌలభ్యం కోసం నూతనంగా నాన్ స్టాప్ బస్సును ఏర్పాటు చేశామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.జెండా ఊపి బస్సు ప్రారంభించి బస్సులో ప్రయాణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమన్నారు. నరసరావుపేట బస్టాండ్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**Notice**
**IN THE COURT OF THE HON'BLE VTH ADDL. DISTRICT JUDGE ::GUNTUR**
**I.A.No.658/2024 in O.S.No.32/2024**

Between:
Dasari Venkatesh ... Petitioner/Plaintiff
And
Dasari Panakala Rayudu & Others
.... Respondents/Defendants

**To,**
**R-4/D-4:** Dasari Bharani Chaitanya Prasad, C/o.Eswara Prasad,
**R-5/D-5:** Dasari Prathyusha Priyadarshini, C/o.Eswara Prasad,Both are R/o.ABC Water view apartments, B-Block, Flat No. 602,Sri Lakshmi Nagar, 5th line, Near Chaitanya Boys Hostel, Gorantla, Guntur.

పై నెంబరు I.A. పిటీషనులో రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా నోటీసు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.21-03-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:21-03-2025

**కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,**
**కె.ప్రకాశ్ రెడ్డి,**
**పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్,**
**రవీంద్ర నగర్,గుంటూరు,**

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT GUNTUR.**
**M.V.O.P. No. 256/2022**

Between:-
Koppula Bala Raju & 3 others... petitioners
And
Gummadidala Bhavani Sankar and others
.... Respondents

**To,**
**R1 :** Gummadidala Bhavani Sankar, S/o Brahmam, R/o H.No. 13-36, Dharanikota Village, Amaravathi Mandal, Guntur Dist.

పై నెంబరు ఓ.పి.ని పిటీషనర్స్ యాక్సిడెంటు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది. 21-3-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం 10-30 గం.లకు సదరు 5వ జిల్లా కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ తరపు అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది: 21-03-2025

**ఇట్లు**
**విజయరాజకుమార్.జి.**
**పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు,**
**సెల్ నెం.8309850241**

**మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో**
**ఓ.యస్. 655/19**

బిట్వీన్:
తాళ్ళూరి మేరి ...వాది
మరియు
తాళ్ళూరి వెంకటస్వామి వగైరాలు ...ప్రతివాదులు
టు
**డి4:**-తాళ్ళూరి గంగమ్మ భర్త(లేటు)దానం, డోర్ నెం.2-108, యస్.సి.కాలనీ, అచ్చంపేట గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది.13-03-2025వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున పై తెల్పిన కోర్టులో ఉదయం 10-30 ని॥లకు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

**కోర్టువారి ఉత్తర్వుల మేరకు**

**వాయిదా తేది:13-03-2025**

**బి.ఎల్.చిన్నయ్య,**
**వాది తరుపు న్యాయవాది,**
**సత్తెనపల్లి,**
**సెల్.నెం.9848771757.**

## చేపల దాణా తిని 8 గొర్రెలు మృతి

**ప్రజాశక్తి-ముప్పాళ్ల**

చేపలకు కలిపిన దాణా తిని ఎనిమిది గొర్రెలు మృతి చెందాయి. రెండు గొర్రెల పరిస్థితి విషమంగా ఉన్న ఘటన ముప్పాళ్ల గ్రామంలోని పంచాయతీ చేపల చెరువు వద్ద చోటు చేసుకుంది. ముప్పాళ్ల గ్రామానికి చెందిన గొర్రెల కాపరి అయిన ఈర్ల వెంకటేశ్వర్లుకు 60 గొర్రెలు ఉన్నాయి. గొర్రెలను రోజు మేత కోసం ముప్పాళ్ల గ్రామ పంచాయతీ రోడ్డు వైపున ఉన్న పొలాలకు వెళ్లేశాడు.. క్రమంలో రోజు మాదిరిగానే గొర్రెలను మేతకు విప్పి తోలుకెళ్ళుతుండగా మార్గం మధ్యలో గొర్రెలు పంచాయతీ చెరువు వద్దకు రాగానే చెరువులో నీళ్ళు తాగి పక్కనే చెరువు కట్ట మీద చేపలకు వేసేందుకు సిద్ధంగా ఉంచిన చేపల దాణా తినడంతో అక్కడికక్కడే ఎనిమిది గొర్రెలు మతిచెందాయి. రెండు గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని వెంకటేశ్వర్లు వాపోయాడు. చేపలకు వేసే దాణాలో రసాయనాలు కలపడం వలనే గొర్రెలు మృతి చెందినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



మృతి చెందిన గొర్రెలు




లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తులు

## లోక్ అదాలత్‌లో 100 కేసులు పరిష్కారం

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :**

మండల న్యాయ సేవా కమిటి ఆధ్వర్యంలో శనివారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు హాల్ నందు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు 100 కేసులు పరిష్కారం అయ్యాయి. అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. ప్రశాంత్, పి. అనీల్ కుమార్ గల లోక్ ఆదాలత్ బెంచ్‌లో ఇరు పక్షాల కక్షిదారులు రాజీ పడి తమ కేసులను పరిష్కరించుకున్నారు. సివిల్ 25, క్రిమినల్ 55, ఎక్సైజ్ 12, భరణం 3, ముందస్తు రాజీ కేసులు 5 మొత్తం 100 కేసులు పరిష్కరం అయ్యాయి. పరిష్కరించబడిన కేసుల మొత్తం విలువ రూ. 90,40,655లు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



వివిధ రంగాల్లోని నారీమణులకు సన్మానం

## అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్న మహిళలు

### డాక్టర్ ఉదయభాను

**ప్రజాశక్తి - మాచర్ల**

మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయభాను అన్నారు. శనివారం పట్టణంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ ఉదయభాను, విద్యధరణి వాణి పాల్గొని మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా ప్రాంగణం నందు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో పాల్గొన్న గెలుపొందిన విద్యార్థుల తల్లులకు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, యాజమాన్యం రామకష్ణ, శ్రీధర్‌గుప్తా, సదాశివ రాజు, హరిష్‌చంద్ర, పాఠశాల ఇన్చార్జిలు గౌరీ, నాగ జ్యోతి, శ్రీ లక్ష్మీ రెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అంజయనాయక్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్వామి వివేకానంద సేవాశ్రమంలో .....**

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో శ్రీశైలంరోడ్‌లోని స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు నిర్వహించారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఉదయభాను హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. అనంతరం వివిధ రంగాలలో సేవలందిస్తున్న నారీమణులు యోగా టీచర్ ఇందిరా దేవి, ఉపాధ్యాయురాలు శాంతి బాయి, నాగమణి, నాగలక్ష్మి, సంఘ సేవకురాలు కృష్ణవేణి, సుందరమ్మ, రామలక్ష్మమ్మను ఘనంగా సత్కరించారు. సేవాశ్రమంలో పనిచేస్తున్న మహిళ లకు చీరలను బహుకరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మా స్టర్లు ముత్యాల పాపిరెడ్డి, ట్రస్ట్‌సభ్యులు హరిబాబు, రాజు, రామాంజి, గంద్రకోట శివ సుందర ప్రసాద్, షేక్ చిన్నలాలు సాహెబ్ , గాజుల నరసింహారావు పాల్గొన్నారు.

# అడ్డంకులను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలి

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వేడుకలను జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకష్ణ దేవరాయలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని 1911 మార్చి 8 నుండి ఆనవాయితీగా వస్తుందని లింగ సమానత్వం, మహిళల హక్కుల విషయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు సాధించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాల గురించి అవగాహన పెంచడానికి ఒక వేదికగా వేడుకలు ఉపయోగ పడుతుంది. సమాజంలో లింగ ఆధారిత వివక్ష, హింస, విద్య, ఉపాధి అంశాలలో వివక్షతతో సహా మహిళలు ఎదుర్కొంటున్న నిరంతర సవాళ్లు, అడ్డంకులు, అన్యాయాలను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో తాము ఎదుర్కొన్న వివక్షతను గుర్తు చేసుకుంటూ మహిళ సమానత్వం, సాధారికత, గతంలో తాము చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను స్మరించుకుంటూ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కార్యాచరణను రూపొందించుకునేందుకు మహిళా దినోత్సవం దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కష్ణమూర్తి, కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అటవీ అధికారి కష్ణ ప్రియ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్



వివిధ రంగాలకు చెందిన మహిళలను సన్మానిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి , ఎంపీ లావు, పల్నాడు ఎమ్మెల్యేలు



బహుమంతులు అందిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ పోలూరి

## పురపాలక సంఘ కార్యాలయంలో సత్కారాలు, బహుమతులు

**ప్రజాశక్తి - మాచర్ల**

మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన శనివారం జరిగిన మహిళా దినోవత్సవ కార్యాక్రమంలో పలువురు మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మహిళల ప్రాధాన్యత పై ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సిఐ వెంకటరమణ పాల్గొన్నారు. మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, కృష్ణ వేణి, హెచ్‌ఎం షకీరా పాల్గొన్నారు.




పాల్గొన్న మహిళలు... సంఘాల నాయకులు...

## మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలి

**శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివ కుమారి**

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివ కుమారి పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్, సిఐటియు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఏ.భాగేశ్వరి దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమారి మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి పాలకులు ఉపన్యాసాలు తప్ప ఆచరణలో మహిళలకు కనీస రక్షణ లేకుండా పోతోందని 100 ఏళ్ల కిందట ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక శ్రామిక మహిళలు చేసిన వీరోచిత పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని మహిళా రక్షణ చట్టాలు అమలయ్యాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో మహిళా సాధికారతలో దేశం వెనుకబడిందన్నారు. మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పని చేస్తున్నా సమాన పనికి సమాన వేతనం అందడం లేదని, స్థిరమైన ఉపాధి లభించడం లేదన్నారు. సమాన అవకాశాలు మహిళలకు దూరంగా ఉన్నాయన్నారు. అంగన్వాడీ, ఆశా మున్సిపల్, భవన, ఇతర రంగాలలో వేలాదిమంది మహిళలు కనీస వేతనాలకు ఉద్యోగ భద్రతకు చట్టబద్ధ సౌకర్యాలకు దూరంగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాద రాజకీయ పార్టీల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి గుంటుపల్లి రజిని, సంఘం సీనియర్ నాయకులు గద్దె ఉమశ్రీ, నాయకులు ఎస్.దుర్గా బాయి నాగమ్మ బాయి ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఎంపిడిఓ కృష్ణ కుమారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

## ఎంపిడిఒ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడిఓ టివి కృష్ణకుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై మాట్లాడుతూ పురుషులతో సమానంగా స్త్రీలు ఇటు కుటుంబ, అటు ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపు దినం మహిళా ఉద్యోగులకు ఆయన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న జీవీ ఆంజనేయులు

## మహిళా సాధికారత కోసం కృషి : జీవీ

**ప్రజాశక్తి - వినుకొండ**

జ్యోతిరావు పూలే, ఎన్టీఆర్ బాటలో రాష్ట్రంలో మహిళా సాధకారిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పదింతలు కృషి చేస్తున్నారని అన్నారు ప్రభుత్వ ఛీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలను ప్రగతిపథాన ముందుకు నడిపిస్తున్నారన్నారు. శనివారం వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మహిళా కౌన్సిలర్లు, మహిళా ప్రజాప్రతి నిధులు, తెలుగు మహిళలు, మహిళా సంఘాల ప్రతి నిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గీతాంజలీ స్కూల్‌లో**

స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ మరియు శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు మహిళా ఉపాధ్యాయు లకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత పైన ప్రభుత్వం పైన ఉన్నదని పేర్కొన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల ఉపాధ్యాయ మహిళలు, శేషగిరిరావు వీరి వెంట ఆయబ్ ఖాన్, విశ్వనాథం, పీవీ సురేష్ బాబు పాల్గొన్నారు.

**టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

వినుకొండ స్ఫూర్తి టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొత్తపేటలోని అంజన బోటిక్స్ లేడీస్ టైలర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా టైలర్ కే. అంజనాను పట్టణంలోని టైలర్లు, మహిళా టైలర్ల ఆధ్వర్యంలో దుశాస్త్రఖీలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ కేయండి హుస్సేన్ (బాండ్) కార్యదర్శి చిమ్మన గోవింద రాజులు మాట్లాడుతూ మహిళా టైలర్‌లను సత్క రించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీవీ నారాయణ, కారుపల్లి ఆంజనేయులు, వందనం, విఎస్ఆర్ సీతారామయ్య, కోటయ్య ఎస్కే మస్తాన్, పట్టణ టైలర్లు మహిళా టైలర్లు పాల్గొన్నారు.

**పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**




పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక దక్షిణం బజార్‌లోని శ్రీ భద్రావతి సమేత భావన రుషి స్వామి దేవస్థానము లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించగా పలువురు వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను, ఇటీవల ఎస్ఐగా సెలెక్ట్ అయిన అవ్వారు లక్ష్మి తల్లిదండ్రులను సత్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా పద్మశాలి సంఘం నాయకులు అనుముల నాగప్రసాదరావు, రిటైర్డ్ విద్యాశాఖ అధికారి అవ్వారు కోటేశ్వరరావు, హెచ్‌ఎం కౌతరపు అపర్ణ, బివి సాగర్, తుమ్మా శ్రీనివాసరావు, చేపూరి రమేష్, నీలి తులసిరామ్, అవ్వారు ప్రకాష్ పాల్గొన్నారు.





తుళ్లూరులో రాజధాని మహిళా రైతులకు సన్మానం

# మహిళా సాధికారతతోనే సమాజ పురోగతి

## పలుచోట్ల మహిళా ఘనంగా దినోత్సవాలు



మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

కుటుంబాల్లో అయ్యే ఖర్చులను చిన్న వయస్సు నుంచే పిల్లలకు తెలియజేయడం ద్వారా వారిలో బాధ్యత, ఆర్థికక్రమశిక్షణ అలవడుతుందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమకారులను, వివిధ రంగాల్లో స్ఫూర్తిదాయకంగా కనిపిస్తున్న నాయకురాళ్లను, గుర్తింపు ఉన్న లేకున్నా అంకితభావంతో కుటుంబం మొత్తాన్ని ముందుకు తీసుకు వెళుతున్న అమ్మలకు, శ్రమ జీవులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కుటుంబాల్లో ఆదాయ వ్యయాలను పిల్లతో పాటు మగవారికి ఆడవారు ఆడవారికి మగవారు ఒకరికొకరు సమన్వయంగా కలిసి వెళ్లగలిగినప్పుడే సమాజంలో ఉన్న చిన్న సమస్యలన్నీ సమసిపోతాయన్నారు. పదునైన ఆలోచనలు ఉన్న మహిళలు చట్టసభల్లోకి వస్తే మరింత మంది మహిళల ఎదుగుదలకు సహాయపడిన వారవుతారన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎస్‌పి సతీష్‌కుమార్, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, టెక్నాలజీ సర్వీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహనకష్ణ, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. **జిజిహెచ్‌లో...** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి, రోటరీ క్లబ్ గుంటూరు సెంటేనియల్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ప్రాంగణంలో వేడుకలను నిర్వహించారు. మహిళా డాక్టర్లను, నర్సింగ్, శానిటేషన్ సిబ్బందిని సన్మానించారు. సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, రోటరీ క్లబ్ సెన్టేనియల్ అధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు వీర రాఘవ, కార్యదర్శి నవీన్ చక్రవర్తి, సభ్యులు కందిమళ్ల స్వప్న, హరీషా సరిపూడి, పేరవల్లి కీర్తి, వైద్య, నర్సింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. **జిల్లా పోలీసు కార్యాలయంలో...** మహిళలు ధైర్యంగా స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఉన్నప్పుడే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అదనపు ఎస్‌పి హనుమంతు అన్నారు. మహిళా దినోత్సవమును పురస్కరించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో శనివారం గుంటూరులో మహిళ సాధికారత ర్యాలీ నిర్వహించారు. పోలీస్ పరేడ్ మైదానం నుండి మూడు బొమ్మల సెంటర్ మీదుగా తిరిగి పరేడ్ మైదానం వరకు నిర్వహించారు. ర్యాలీని హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పలువురు అధికారులు పాల్గొన్నారు. మహిళ సాధికారత వారోత్సవాల్లో భాగంగా ఆయా పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం మొదలగు పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందచేశారు.

**ప్రజాశక్తి-గుంటూరు:** మహిళల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, అన్ని రంగాలలో మహిళలు మరింతగా రాణించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో లక్ష్మణరావు మాట్లాడుతూ మహిళలలో ఆర్థిక అభివృద్ధితో పాటు సాంఘిక అభివద్ధి అవసరమన్నారు.కులం, మతం అడ్డుగోడలను అధిగమించి మహిళలు చైతన్యవంతం కావాలని కోరారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివద్ధి సాధించి, సమసమాజ నిర్మాణానికి మహిళలు కషి చేయాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు కావడం ద్వారా సామాజిక మార్పు సాధ్యం అన్నారు. నేటికీ లింగ వివక్షత కొనసాగుతుందని, మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. మహిళల రక్షణకి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ మహిళలు కుటుంబ విషయాలకే పరిమితం కాకుండా సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, సహాధ్యక్షురాలు వై.నాగమణి, జిల్లా మహిళా కార్యదర్శులు ఎండి.షకీలాబేగం, కె.కామాక్షి, ఎ.ఎల్.శివపార్వతి, విజయ, కమల, శ్రీదేవి ప్రజా సంఘాల నాయకులు కె.పద్మ, కె.అరుణ, ఎల్.అనురాధ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌జిఒ హోంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ జిల్లా మహిళా విభాగ చైర్మన్ యం.రాధారాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్ షరీఫ్, మహిళా విభాగ రాష్ట్ర వైస్‌చైర్‌పర్సన్ వై.పద్మజ ప్రారంభించారు. డాక్టర్ డి.మౌనిక మాట్లాడారు. అనంతరం 4, 5 తేదీల్లో మహిళా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగ జిల్లా కన్వీనర్ కె లక్ష్మీ రమ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ కె.శివజ్యోతి, కోశాధికారి వి.శ్రీవాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మంగళగిరి:** మంగళగిరి హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాధాకృష్ణమూర్తి, పోస్ట్మాస్టర్ ఎం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు బ్యాగ్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తపాలా నాయకులు ఏ వెంకటప్పయ్య, బి రామకష్ణ, ఆర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గణపతి నగర్‌లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. యుపిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ పి.అనూషకు రోటరీ ఐకానిక్ డాక్టర్ అవార్డును బహూకరించారు. శాలువా కప్పి, మెమోంటోను అందజేసి సన్మానించారు. వైద్యశాలలోని 17 మంది సిబ్బందికి షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా రోటరీ ఇంటర్నేషనల్ 3150 డిప్యూటీ గవర్నర్ పాటిబండ్ల శివరంజని, డిస్ట్రిక్ట్ గ్రీటింగ్స్ చైర్మన్ అన్నే శివకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సికె హైస్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఐవిఎస్ వరలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందే మురళీమోహన్ రావు, రోటరీ ఛార్టర్డ్ ప్రెసిడెంట్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, ప్రాజెక్టు చైర్మన్ త్రిపుర మల్లు సతీష్, వైస్ చైర్మన్ నిరంజన్ గుప్తా, కెవిఎస్ ప్రకాశరావు, అంది రేవంత్ కుమార్, గోపాలరావు, ఆళ్ల సురేష్ బాబు, నూతలపాటి వెంకటేశ్వరరావు, కాపరౌతు సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు. వైసిపి మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త డి.వేమారెడ్డి ఆధ్వర్యంలో నెట్‌బాల్ క్రీడాకారిణి గొర్రెల ప్రణీతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నాయకులు పచ్చల రత్నకుమారి, మల్లవరపు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. టిడిపి మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, కేసనేని శ్రీ అనిత, వింజమూరు ఆషాబాల, ముంచికలపూడి వైష్ణవి, ఊట్ల దుర్గా మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తుళ్లూరు:** సుదీర్ఘకాలం పాటు సాగిన అమరావతి మహోద్యమంలో ముందుండి పోరాడిన రాజధాని మహిళా రైతులను సత్కరించారు. స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బాపూజీ పాఠశాలలో మహిళా రైతులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. నిర్బంధాలకు వెరవక ఉద్యమం సాగించి అందరిలో స్ఫూర్తిని కలిగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొండపాడు, తుళ్లూరు మాజీ ఎంపిటిసిలు మైనేని గిరిజా, జె.ఏడుకొండలు, స్ఫూర్తి సేవా సంస్థ కార్యదర్శి టి.రవి పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా జరిగిన సభకు వైద్యాధికారి డి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్ జిజిఓ అమరావతి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్ కరీం మాట్లాడారు. ఈ సందర్భంగా సిబ్బందిని సత్కరించారు.


మంగళగిరి హెడ్ పోస్టాఫీసులో...


చేబ్రోలులో...

## శ్రేష్టలో హెల్త్ ప్యాకేజీలు ప్రారంభం

**ప్రజాశక్తి-గుంటూరు:** స్థానిక గుజ్జనగుండ్లలోని శ్రేష్ట హాస్పిటల్‌లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నుండి యుక్తవయస్సు హెల్త్ ప్యాకేజిలు, హెచ్‌పివి టీకాను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీకాంతం, డాక్టర్ కీర్తి, పీడియాట్రిషన్ డాక్టర్ మూర్తి కనకాల ప్యాకేజిల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. గర్భాశయ కేన్సర్ గురించి యువతులు అవగాహన కలిగి ఉండాలని, చికిత్స వరకూ వెళ్లకుండా నివారించే మార్గంపై దృష్టి సారించాలని వారు సూచించారు. హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా ఈ ప్రమాదం బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు.



## మద్యం షాపు ఏర్పాటు అడ్డగింత

**ప్రజాశక్తి-మేడికొండూరు:** మండలంలోని పేరేచర్ల జంక్షన్ నుండి గ్రామంలోకి వెళ్లే రహదారి మధ్యలో ఉన్న ఈద్గా పక్కనే నూతనంగా మద్యం షాపు ఏర్పాటును పేరేచర్ల గ్రామానికి చెందిన స్థానికులు శనివారం అడ్డుకున్నారు. తాము పవిత్రంగా భావించే ఈద్గా పక్కనే మద్యం షాపు ఏర్పాటు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈద్గా ఉన్న ప్రాంతం అపవిత్రమవుతుందంటూ ఆందోళనకు దిగారు. పవిత్ర రంజాన్ మాసం కావడంతో ఈద్గా పక్కనే మద్యం షాపు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించారు. దీంతో మద్యం షాపు ఏర్పాటును నిర్వాహకులు తాత్కాలికంగా నిలిపివేశారు.



## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-మంగళగిరి:** మంగళగిరి న్యాయస్థానం ప్రాంగణంలో న్యాయవాది సత్యాల బాలశౌరి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి ప్రియదర్శిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సురేష్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.






## పరిశ్రమల్లో అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

**ప్రజాశక్తి-పెదకాకాని:** మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో 'ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్'లో భాగంగా ఎలక్ట్రికల్ కేబుల్స్, వైర్ తయారీ, ఉపాధి అవకాశాలపై సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హెర్లిన్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పల్లె సోమేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైర్ డ్రాయిండ్ పరిశ్రమలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు తెలిపారు. వైర్ డ్రాయింగ్ పరిశ్రమలోని తయారీ, నాణ్యత, భద్రత విభాగాలలో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ డా కె.గిరిబాబు, డైరెక్టర్ రావెల నవీన్, మెకానికల్ విభాగాధిపతి డా.టి.శ్రీనివాసరావు, ఈఈఈ విభాగాధిపతి డా.సురేష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు

**ప్రజాశక్తి - మాచర్ల**

స్థలం ఉండి గృహాలు నిర్మించుకొనే వారికి అర్బన్ పరిధిలో ఇంటికి రెండున్నార లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. శనివారం స్థానిక గృహనిర్మాణశాఖ కార్యాలయంలో ఏఇ మరియదాసు మాట్లాడుతూ రూరల్ పరిధిలో గృహం నిర్మించుకునే లబ్దిదారులకు రూ. 1.80 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీలకు, బిసి పద్మశాలీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ. 70వేలు అదనంగా మంజూరు చేయటం జరుగుతుందన్నారు. గృహనిర్మాణాలకు కొరకు రూరల్ పరిధిలో 1565, అర్బన్ పరిధిలో 479 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గృహాలు లేని వారి ఈనెలాఖరులోగా ధరఖాస్తు చేసుకోవాలని ఎఇ మరియదాసు సూచించారు.

## జాతీయ స్థాయిలో ఎల్లో రేటింగ్ సాధించిన కొత్తపల్లి ఎంపిపి పాఠశాల

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

రొంపిచర్ల మండలంలో కొత్తపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేషనల్ గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్ లో భాగంగా జాతీయ స్థాయిలో స్కూల్ ఎల్లో రేటింగ్ సాధించిందని ప్రధానోపాధ్యాయులు బ్రహ్మారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రోగ్రామ్ లో భాగంగా తమ పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం జరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ నియమాల కనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో తమ స్కూల్ ఎల్లో రేటింగ్ సాధించటంలో కో-ఆర్డినేటర్గా ఉపాధ్యాయులు వై.మల్లిఖార్జునరావు వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఎల్లో రేటింగ్ సాధించటం పట్ల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావును ఎంఇఓలు హవేల, డి. బ్రహ్మేశ్వరరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ జంగుల పెద్ద శేషయ్య, గ్రామ పెద్దలు అభినందించారు.




మహిళలను సన్మానిస్తున్న పంచాయతీ అధికారులు

## గ్రీన్ అంబాసిడర్లకు సత్కారం

**ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్** : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని నందిగాం గ్రామంలో మహిళా దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో మహిళ స్నేహపూర్వక సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలనాడు జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని నందిగం గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని అందులో భాగంగానే ఎస్ డబ్ల్యు పి సి షెడ్ పనితీరు పల్నాడు జిల్లాలోనే ఒక ప్రత్యేక గుర్తింపు సాధించడం అభినందననియం మన్నారు . ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ఈ గ్రామం ఉత్తమ మోడల్ మహిళ ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపిక కావటం అభినందనీయమన్నారు. సందర్భంగా గ్రామంలోని మహిళా గ్రీన్ అంబాసిడర్లుతోపాటు జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్య వహించిన భరణినీ ఘనంగా సత్కరిం చారు. ముందుగా గ్రామ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి ఈటిసి బాపట్ల బాపట్ల ఫ్యాకల్టీ మెంబెర్ ఆర్ వర్ధని, డి టి యం నాగేశ్వరరావు , మండల టిడిపి అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ల సాంబయ్య , గ్రామ సర్పంచి బి.రామాదేవి పాల్గొన్నారు.

# ఎట్టకేలకు బడ్జెట్ ప్రతిపాదనలు అమోదం

### నాటకీయ పరిణామాల మధ్య మండల సర్వసభ్య సమావేశం

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్**

మాచర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో శనివారం జరిగిన మండల అత్యవసర సర్వసభ్య సమావేశములో ఎట్టకేలకు బడ్జెట్ ప్రతిపాదనలకు అమోదం లభించింది. ఎంపిపి 2 పరిమళ మనీషా అధ్యక్షతన నాటకీయ పరిణామాల మధ్య జరిగిన సర్వసభ్య సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదలు అమోదం లభించింది. మండలంలో 16 ఎంపీటీసీలు ఉండగా వారంతా వైసిపికి చెందిన వారే ప్రభుత్వం మారినా కొందరు అధికార పార్టీకి అనుకూలంగా మారారు. అయితే మెజార్టీ సభ్యులు వైసిపి వైపే ఉన్నారు. దాంతో అధికార పార్టీ బిల్లులు పాస్ చేయించుకోవటంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తాజాగా జరిగిన సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలు, తాగునీటి ఎద్దడి సమస్యల ప్రతిపాదనలు ఆమోదం చేయించుకోవటానికి అధికార పార్టీ ఇబ్బంది పడాల్సి వచ్చింది. సమావేశానికి ఎంపిటీసీలు హాజరు కాకుండా వైసిపి నాయకులు వ్యూహం పన్నగా అధికార



సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు

పార్టీకి అనుకూలంగా ఐదుగురు సభ్యులు హాజరు కావటంతో కోరం లభించింది. దాంతో ఎంపిపి 2 పరిమళ మనీషా అధ్యక్షతన ప్రతిపాదనలు ఏకగ్రీవంగా అమోదం పొందాయి. సమావేశంలో ఎంపిడిఒ ఫణికుమార్‌నాయక్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశం మందిరం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ప్రభాకరరాలు, ఎస్ఐ రవిబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్

**ప్రజాశక్తి - మాచర్ల**

మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో మాచర్ల రైల్వే స్టేషన్ రోడ్‌లోని బీసీ గర్ల్స్ కాలేజీ హాస్టల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ విద్యా రంగంలో రాణించాలని, మంచి ఆలోచనను ఇంప్రూవ్ చేసుకుని దానిని ఒక అలవాటుగా మార్చుకొని దానిని జీవితంలో కొనసాగించాలన్నారు. ఒక డాక్టర్గా, ఇంజనీరుగా, ఒక కలెక్టర్గా పైలెట్గా నేటి మహిళలు సైన్యములో కూడా చక్కగా రాణిస్తు న్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మీ భవిష్య త్తును తీర్చిదిద్దు కోవాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో సభ్యులు మెట్టు గోవిందరెడ్డి, బీసీ సంఘం నాయకులు బంగ రమణ, బాదం బాయ్, కృష్ణవేణి, కాలేజీ హాస్టల్ ఇన్చార్జి సాయి లక్ష్మి పాల్గొన్నారు.

## గుడ్ షెఫర్డ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

**ప్రజాశక్తి - అమరావతి**

ఈ మహిళా దినోత్సవానికి సంస్థ సిబ్బంది లలిత కుమారి అధ్యక్షత వహించడం జరిగింది. కార్యక్రమంలో పల్లోటి విచారణ గురువులు ఫాదర్ భాస్కర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైనప్పుడే మహిళా సాధికారత జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ అమరావతి ఏఈ రవిశేఖర్ మాట్లాడుతూ మన భారతదేశంలోనే ఉమెన్ ఎంపర్మెంట్ ఎక్కువగా ఉంది మన మహిళా నాయకులు ఇందిరాగాంధీ సరోజినీ నాయుడు మాయావతి సావిత్రి బాయి పూలే వంటి మంచి ధైర్యవంతులు మేధావులు మన భారతదేశంలోనే ఉండటం మనకు గర్వకారణం అన్నారు, గుడ్ షెఫర్డ్ సంస్థ సుపీరియర్, డైరెక్టర్ సిస్టర్ విన్న రాశి మాట్లాడుతూ ఆడపిల్ల చదువు అవనికి వెలుగు స్త్రీలను ఎక్కడ గౌరవిస్తారు అక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు రాజకుమారి మాట్లాడుతూ పిల్లల హక్కుల్ని కాపాడాలి ఆడపిల్లల్ని చదివించాలి తల్లిదండ్రులు ఆ విధంగా ప్రోత్సాహం




మాట్లాడుతున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాజకుమారి

చూపించాలి అన్నారు కంప్యూటర్ నేర్చు కుంటున్న విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ,నత్యం కళ్లకు కట్టినట్టుగా సమాజంలో జరుగుతున్న సన్నివేశాలను చూపించారు అనంతరం కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఫాదర్ అనిల్ డాక్టర్ బుల్లయ్య, సిస్టర్ డియానా సిస్టర్ గ్రేసి సంస్థ సిబ్బంది మరియు అమరావతి క్రోసూరు పెదకూరపాడు మండలం నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గీతాంజలి స్కూలులో10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ



విద్యార్థిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

**ప్రజాశక్తి - వినుకొండ**

స్థానిక గీతాంజలి స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జివి. ఆంజనేయులు చిన్నారులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి అని కోరారు. గత సవత్సరం 10వ తరగతిలో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నగదు పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలాజిస్ట్, కెరీర్ కౌన్సెలర్ డా. ప్రత్యూష సుబ్బారావు విద్యార్థుల నిర్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఖచ్చితమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగుతూ పదవ తరగతి నుండే మంచి మార్కులు సాధించి మంచి పునాదిని వేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులను, గురువులను ఎప్పుడు అగౌర పరచకూడదు అని ముఖ్యంగా ఆడ పిల్లలను మన ఇంట్లో ఆడవారిని ఎలా గౌరవిస్తామో ఆలా వారిని గౌరవించాలని కోరారు. విజ్ఞాన్ విద్యాసంస్థల నుండి విచ్చేసిన శ్రీ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యతో మంచి లక్ష్యాలను చేరుకోవాలి అని కోరారు. గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ వై. శేషగిరిరావు మాట్లాడుతూ సినిమా ప్రభావంతో విద్యార్థులు చెడి పోతున్నారని అది మంచి పరిణామం కాదని హితవు కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. కృష్ణవేణి, కరస్పాండెంట్ వై.లక్ష్మణకిషోర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజాశక్తి-ఈపూరు**

పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎ. నళిని ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో ఆయా శాఖల అధికారులకు అందజేస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.



సందేశం ఇస్తున్న పీఠాధిపతులు ఆంథోని

## కోరికలు తీర్చే తల్లి సాగరమాత

### పీఠాధిపతులు ఆంథోని

**ప్రజాశక్తి - విజయపురిసౌత్**

భక్తులకు దర్శనం ఇస్తూ కోరికలు తీర్చే తల్లి సాగర మాత అని నెల్లూరు సహవారస పీఠాధిపతులు డాక్టర్ పిల్లి అంతోని ఉద్భోధించారు.రెండో రోజైన శనివారం ఆయన సాగర మాత ఆలయంలోని జపమాల క్షేత్రంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో జరిగిన సమిష్టి దివ్య బలిపూజలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రైస్తవ భక్తులంతా సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. సాటి వారిని ఆదరించడం, ప్రేమను పంచిపెట్టడం క్రైస్తవ్యంలో ప్రధానమన్నారు. సృష్టికర్త సహితం అమ్మ ద్వారానే ఈ లోకానికి వచ్చాడన్నారు. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందకరమైన విషమన్నారు. ఉదయం 5 గంటలకు గురుశ్రీ చిన్నాబత్తిని కిరణ్ కుమార్చే దివ్యబలిపూజ, 6గంటలకు తుమ్మా కరుణాకరరెడ్డిచే దివ్యబలిపూజ, 7గంటలకు గురుశ్రీ పామిశెట్టి బాలస్వామిచే దివ్యబలిపూజ, 8గంటలకు గురుశ్రీ ఆర్ రాజుచే దివ్యబలిపూజ, 9.30 గంటలకు గురుశ్రీ రవికుమార్ భక్తుల ఆహ్వానం, జపమాల, స్తుతి ఆరాధన, వాక్యపరిచర్య, ఉదయం 11.30గంటలకు గురుశ్రీ అల్లం చిన్న శౌరెడ్డి దివ్యబలిపూజ, గురుశ్రీ రవికుమార్చే వాక్య పరిచర్య, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం, రెండు గంటలకు వాక్యపరిచర్య, సాయంత్రం 4గంటలకు కోలాటము, 5.30గంటలకు నెల్లూరు సహవారస పీఠాధిపతులు డాక్టర్ పిల్లి అంతోని, గురుశ్రీ కసిరెడ్డి జోసఫ్రెడ్డి వారి బృందంచే జపమాల క్షేత్రంలో సమిష్టి దివ్యబలిపూజ,రాత్రి 7.30గంటలకు కొవ్వొత్తులతో తేరు ప్రదక్షణ, 8గంటలకు సాగర మాత బృందం వారిచే సాగరమాత మహిమలు బుర్రకథ, ఆర్సీఎం స్కూల్, మాచర్ల సెయింట్ అన్స్ ఇంగ్లీషు మీడియం, సెయింట్ జోసఫ్‌స్కూల్ విద్యార్థులతో సాంస్కతిక కార్యక్రమాలు, తొమ్మిది గంటలకు శిలువ ధారి బైబిల్ నాటకం నిర్వహించారు.

## గోపువారిపాలెం రేషన్‌షాపు డీలర్ సస్పెండ్

**ప్రజాశక్తి-ఈపూరు**

మండలంలోని గోపువారి పాలెం గ్రామ రేషన్ దుకాణం 28 డీలర్ ను సస్పెండ్ చేస్తూ నరసరావుపేట ఆర్డీవో కె మధులత ఉత్తర్వులు జారీ చేశారు.రేషన్ దుకాణం లో ఫిబ్రవరి 10వ తేదీన విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. తనిఖీలలో బియ్యం 2,870 కేజీలు, పంచదార 268 కేజీలు, కందిపప్పు 8 కేజీలు, పామాయిల్ లీటర్ ప్యాకెట్లు 2, పామాయిల్ అర లీటర్ ప్యాకెట్లు 11, రాగి పౌడర్ కేజీ ప్యాకెట్లు 4, ఐసిడిఎస్ ఫోర్టి ఫైడ్ బియ్యం మూడు కేజీల ప్యాకెట్లు 11 అదనంగా ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. సరుకులో భారీగా వ్యత్యాసం ఉండటంతో రేషన్ డీలర్ పై సస్పెన్షన్ వేటు పడినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.




మాట్లాడుతున్న తులసి యోగీష్

## తులసీ సీడ్స్ ఆధ్వర్యంలో జాతీయ భద్రతా వారోత్సవాలు

**ప్రజాశక్తి-గుంటూరు**

తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, లఘు ఉద్యోగ్ భారతి సంయుక్త ఆధ్వర్యంలో నల్లపాడులోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం జాతీయ భద్రతా వారోత్సవంలో భాగంగా ప్రమాద నివారణ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర ప్రమాదాలు సంభవించకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. రోడ్లపై ఇసుక, కంకర నిర్లక్ష్యంగా వదిలివేయటం, ఇళ్లలో నేలపై పడిన నీరు తుడవకపోవటం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవటం వల్ల జరిగే ప్రమాదాల గురించి సోదాహరణగా తెలిపారు. అటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లఘు ఉద్యోగి భారతి, గుంటూరు డివిజన్ కార్యదర్శి సిహెచ్.శ్రీధర్, హైస్కూల్ హెచ్ఎం జ్ఞానప్రసూన పాల్గొన్నారు.

# మద్దతు ధరల చట్టం తేవాలి

### గుంటూరులో రేపు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతుసంఘం పిలుపు



పెదనందిపాడులో మాట్లాడుతున్న డాక్టర్ రాజమోహన్‌రావు

**ప్రజాశక్తి-కొల్లిపర:** రైతుల పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర వర్తించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం తేవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొలిపర మండలంలోని అన్నవరపులంక, వల్లభాపురం గ్రామాల్లో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 10వ తేదీన గుంటూరు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 నెలల క్రితం దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీల్లో రైతులు నిల్వ ఉంచిన పసుపు కాలిపోగా వంద కోట్ల రూపాయలు రైతులు నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం చర్చల పేరుతో ఇప్పటికీ కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెనాయుడు సమక్షంలో క్వింటాల్ పసుపుకు రూ.7 వేలు ఇస్తామని వాగ్దానం చేసి ఎనిమిది నెలలు కావస్తున్నా ఇంతవరకు అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో లంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి, సురేష్, గురువారెడ్డి, కోటిరెడ్డి, రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదనందిపాడు:** ఈ నెల 10వ తేదీన గుంటూరు చుట్టగుంట సెంటర్లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో నల్లమడ రైతు సంఘం సమావేశంలో పాల్గొన్న రాజమోహన్‌రావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను పూర్తిగా అమలు జరపాలని, కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, బర్లీ పొగాకు పంటను టుబాకో బోర్డు పరిధిలోకి తీసుకురావాలని, బర్లి పొగాకును గిట్టుబాటు ధరను కల్పించాలని జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నల్లమడ రైతు సంఘం నాయకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి, బండి నాగేశ్వరరావు, కొల్లా రామన్, బోడావుల హనుమంతరావు, కొల్లా వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తాడేపల్లి:** రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు కేరళ తరహా రైతు విమోచన చట్టం తీసుకురావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ రావు డిమాండ్ చేశారు. శనివారం ఉండవల్లి ప్రజా సంఘాల కార్యాలయంలో రాజధాని రైతు సంఘం కమిటీ సమావేశం టి.బక్కిరెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శివశంకరరావు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని బలవంతంగా రైతుల మీద రుద్దేందుకు బిజెపి, కూటమి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. రైతులకు ఎంతో కొంత ఉపయోగపడుతున్న ఉచిత ఇన్సూరెన్స్ పథకాన్ని కొనసాగించాలని కోరారు. రైతు సంఘం రాజధాని నాయకులు కే ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉండవల్లిలో ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వని రైతుల భూములకు ప్యాకేజీ పెంచాలని డిమాండ్ చేశారు. కొండవీటి వాగు విస్తరణ, బాగు గురించి రైతులతో మాట్లాడాలని కోరారు. ఈ నెల 10న వ్యవసాయ కమిషన్ రేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గణేష్, కోటేశ్వరరావు, దండమూడి సాంబశివరావు, పి గాంధీ, ఈమని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 95వ రోజుకు దీక్షలు

**ప్రజాశక్తి-తాడేపల్లి:** తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 95 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో బి నవనీతం, ఏ విజయశ్రీ, డి రమణ, వి లక్ష్మి, వి రిబ్కా కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కొరపాటి స్టీవెన్, బాధితులు వై రమాదేవి, టి దుర్గ భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి గొప్పగా చెబుతున్న పాలక పార్టీలు సుమారు వంద రోజుల నుండి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి తమ గోడు వినిపిస్తున్నా సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వందల మంది కుటుంబ సభ్యులతో ముడిపడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై యహోషువ, ఎం గురవయ్య, కే బాషు, బి అంకయ్య, సిహెచ్ పిచ్చయ్య, వై సాంబయ్య, ఎండి రహిమతుల్లా, ఎస్.కె కాసిం, టి నాగేశ్వరరావు, కె హగ్గయ్య, ఎన్ సుబ్బారావు, ఆర్ ఇస్రాయిల్, ఎస్.కె ఇమాంబి, ఎం శివకుమారి, ఈ సారమ్మ, బి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి : సిఐటియు

**ప్రజాశక్తి-తాడేపల్లి**




సమావేశంలో మాట్లాడుతున్న వేముల దుర్గారావు

మహిళా సాధికారత గురించి ప్రభుత్వాల దంపుడు ఉపన్యాసాలు ఆపాలని, మహిళల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ప్రశ్నించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ప్రకాష్ నగర్ సెంటర్లో ఆశ, అంగన్వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు శ్రామిక మహిళలకు కనీస వేతనాలు అమలు చేయకుండా మహిళల అభివృద్ధి గురించి మాట్లాడటం వారిని మోసం చేయడమేనని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు నేటికీ కార్యరూపం దాల్చకపోవటానికి పురుషాధిక్య సమాజమే కారణం కాదా అని ప్రశ్నించారు. పాలకులు చెప్పే మహిళల సాధికారిక అరచేతిలో వైకుంఠం లాంటిదేనని ఎద్దేవా చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేటికీ అనేక పని ప్రదేశాల్లో వివక్ష గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల కోసం రూపొందించిన చట్టాలు కూడా వారికి ఉపయోగపడటం లేదని తెలిపారు. పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా తగిన గుర్తింపు మాత్రం దక్కటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కె తంబీరాణి, బి సుజాత, నిర్మల, జస్సింత, లీల, కిరణమై, లక్ష్మి లక్ష్మి, అశ్విని, కే లక్ష్మి, విజయ శ్రీ, వేముల రేణుక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ముగిసిన సురభి వేడుకలు




**ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:** కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గత రెండు రోజులుగా జరుగుతున్న సురభి-2025 వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి. తొలుత మ్యాడ్ స్క్వేర్, లైఫ్ చిత్రాల బృందాలు సందడి చేశాయి. మ్యాడ్ స్క్వేర్ సినిమా హీరో నరేన్ నితిన్, హీరోయిన్ ప్రియాంకా జ్వాలాకర్, నిర్మాత హారిక, లైఫ్ సినిమా హీరో శ్రీహర్ష, తండ్రి పాత్ర చేసిన ఎస్‌పి చరణ్, సినిమా డైరెక్టర్ పవన్‌లు విద్యార్థులతో ముచ్చటించి అలరించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి సృజనాత్మకత కలిగి ఆలోచిస్తే విద్యార్థి దశలోనే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. మిస్సెస్ ఆసియా రితిక వినయ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ దర్శకులు కరుణకుమార్, ఇన్ఫోసిస్ ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ నర్రా, కెఎల్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ మాట్లాడారు. అనంతరం 2023-24 విద్యా సంవత్సరంలో చదువులో, క్రీడల్లో, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, ఉత్తమ అధ్యాపకులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ ఛాన్సలర్లు డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సురబి చైర్ పర్సన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## 200 మందికి కంటి పరీక్షలు

**ప్రజాశక్తి-తాడేపల్లి**



ఉండవల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో టిడిపి నాయకులు గాదె వినయ్ నేతృత్వంలో హసీనా మల్టీ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 200 మంది ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంప్యూటర్‌పై పరీక్షలు చేయటంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. కంటి శుక్లాలు, పొర ఉన్న వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు తెలిపారు.

## ఆధునిక వ్యవసాయంపై అవగాహన

**ప్రజాశక్తి-తెనాలి:** వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న ఆధునిక పద్ధతులపై వ్యవసాయ విద్యార్థులు అవగాహన కల్పిస్తున్నారు. రూరల్ గ్రామం కొలకలూరులో బాపట్ల వ్యవసాయ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పంటలు సాగు చేసే విధానం, వివిధ రకాల పద్ధతులపై రంగవల్లులతో రైతులకు వివరించారు. విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రైతులతో మమేకమై పలు విషయాలను పంచుకుంటున్నారన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవం

**ప్రజాశక్తి-చేబ్రోలు:** మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ సాహితీ కిరణ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.లలిత పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, టిడిపి మండల అధ్యక్షులు మైలా వెంకట రామరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-దుగ్గిరాల:** చింతలపూడి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి పాల్గొన్నారు. చిలువూరు గ్రామంలో వివిధ చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఇన్చార్జి ఎంపిపి ఎస్కే జబీన్, సర్పంచ్ చిలువూరు మాణిక్యం పాల్గొన్నారు. మంచికలపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దుర్గ, చంద్ర, భవాని, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వల్లూరు భారతి, స్వర్ణ గౌరీ, తనూజ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదకాకాని:** మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలోని సిబార్ దంత వైద్య కళాశాలలో ఆర్థోడాంటిక్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కళాశాల డీన్ డా.ఎల్ కృష్ణప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ దంత వైద్య మండలి సభ్యురాలు డా. బి.రేవతి, డా.జయదీప్ మహేంద్ర, డైరెక్టర్ డా. టి కృష్ణమోహన్ ప్రిన్సిపల్ డా. బి.రమణారెడ్డి డా.వై.సమత. డా.శ్రీదేవి డా.టి దేవకి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదనందిపాడు:** పిఎఎస్ కళాశాల అభివృద్ధికి, అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థుల సహాయార్థం ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్షిప్ ఇచ్చేందుకు రూ.1.25 లక్షలు విరాళం ఇచ్చిన బోడావుల నాగశిరోమణిని ఘనంగా సత్కరించారు. శనివారం బోడావుల నాగశిరోమణి కళాశాలను, నంది పాఠశాలను సందర్శించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా.జి.వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



సిబార్ దంత వైద్య కళాశాలలో



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న డాక్టర్ చంద్రబోస్, సురేష్ నర్రా తదితరులు


## నైపుణ్యాలే విజయానికి సోపానాలు

### ఇన్ఫోసిస్ డిఎం సురేష్

**ప్రజాశక్తి-గుంటూరు:** పోటీ ప్రపంచంలో నైపుణ్యాలే విజయానికి సోపానం అని, భవిష్యత్తు సాంకేతికతను రూపుదిద్దుతూ, నూతన ఆవిష్కరణలతో సాంకేతిక విప్లవానికి విద్యార్థులు నాంది పలకాలని ఇన్ఫోసిస్ డి.ఎమ్ సురేష్ నర్రా అన్నారు. శనివారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల 40వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ కె.చంద్రబోస్, ఇన్ఫోసిస్ డి.ఎమ్ సురేష్ నర్రా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ కె.చంద్రబోస్ మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవటానికి ప్రతిభే ప్రధాన మార్గం అని, చదువు, కళా ప్రతిభ రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం కళాశాలలో అర్హులైన 317 మంది విద్యార్థులకు రూ.20వేలు చొప్పున రూ.63.40లక్షలు స్కాలర్‌షిప్‌లు, వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 19 మంది విద్యార్థులకు నగదు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పి.గోపీచంద్, కె.రంగారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## సిఎం సహాయ నిధి అందజేత

**ప్రజాశక్తి-మంగళగిరి:** మంగళగిరి పట్టణం ఇస్లాంపేటకు చెందిన షేక్ జానియా బేగం అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 80 వేల విలువైన ఎల్‌ఒసి ముంజూరైంది. శనివారం టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, 13వ వార్డు అధ్యక్షులు షేక్ అమీర్ పాల్గొన్నారు.



## బీమా మాణిక్యరావుకు నివాళి

**ప్రజాశక్తి-గుంటూరు:** జిల్లా రెవెన్యూ శాఖలో మూడున్నర దశాబ్దాలకుపైగా వివిధ హోదాలలో పనిచేసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిజాయితీతో సేవలు అందించటంతో పాటు, జిల్లా ఎన్జీవో అసోసియేషన్ కళ్యాణ మండపం, రెవెన్యూ అసోసియేషన్ కళ్యాణ మండపం, ఎన్‌జిఒ స్టోర్స్, ఎన్జీవో కాలనీ ఏర్పాటులో తనదైన ముద్ర వేసిన బీమా మాణిక్యరావు సేవలను ప్రజలు గుర్తించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి.సాంబిరెడ్డి అన్నారు. విశ్రాంత మండల రెవెన్యూ అధికారి మాణిక్యరావు సంస్మరణ సభ స్థానిక ఎన్జీవో కాలనీ, ఆరో లైన్‌లోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ట్రెజరీ అసోసియేషన్, మానవత సంస్థ, ప్రజా ఆలోచన వేదిక, తదితర స్వచ్ఛంద సంస్థల నాయకులు ప్రతినిధులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రెజరీ ఉద్యోగ సంఘం నాయకులు పి.నాగరాజు, వెంకట్రావు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ నాగలక్ష్మి, శ్రీనివాస్, రవితేజ, డామియన్, వెంకటేశ్వర్లు, సదాశివరావు పాల్గొన్నారు.



# విద్యా సంస్థల్లో ఘనంగా మహిళా దినోత్సవాలు

**ప్రజాశక్తి-గుంటూరు:** మహిళాభివృద్ధితోనే సమాజ ప్రగతి సాధ్యమని కన్న విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ కన్న మాస్టార్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో, ఆర్టీసీ కాలనీ, పాత గుంటూరు, గుంటూరు వారి తోట, వల్లూరి వారి తోట బ్రాంచిలలో విద్యార్థుల తల్లులకు క్విజ్, మహిళల అభివృద్ధిపై సినిమా పాటలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నా విద్యాసంస్థల ముఖ్య సలహాదారు వి.రాజేశ్వరిదేవి, ప్రిన్సిపల్ మక్కెన శ్రీదేవి, ఎన్.హమీనా, వి. తనూజ, పి.వాణి, బాంధవి తదితరులు పాల్గొన్నారు.

**సుమేధా హైస్కూల్లో..**

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళలు సాధించిన కృషి, విజయాలను గుర్తించి వారిని అభినందించటానికి ఇది ఒక ప్రత్యేక వేదిక అని చెప్పారు.

**సెయింట్ ఆన్స్‌లో..**

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాకుళమేరీ సిస్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సంధ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, వారికి అవసరమైన విద్య, శిక్షణ, నైపుణ్యాలు అందించాలని అన్నారు. అనంతరం వ్యాకుళామేరీ సిస్టర్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు సత్కరించారు.

**విజ్ఞాన్ యూనివర్సిటీలో..**

మహిళల్లో వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయని ఇస్రో హెచ్‌క్యూ డిప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన మహిళా దినోత్సలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రిపబ్లిక్ ఆఫ్ జింబాబ్వే ప్రెసిడెన్షియల్ అండ్ నేషనల్ స్కాలర్‌షిప్స్ డిపార్ట్‌మెంట్ ఆఫీసు ప్రెసిడెంట్ అండ్ కేబినెట్ చీఫ్ డాక్టర్ వాడ్జనని కచేరే, నవభారత్ కోఆపరేటవ్ బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్ యార్లగడ్డ త్రిపురాంబ, సోషల్ యాక్టివిస్ట్ రంగనాయకమ్మ, వర్సిటీ సిఇఒ డాక్టర్ మేఘన కూరపాటి, వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషన్ ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

**చలపతి కాలేజిలో..**

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో మహిళా దినోత్సవ వేడుకల్లో డాక్టర్ పి.జయంతి పాల్గొని ప్రసంగించారు. చలపతి ఎడ్యుకేషనల్ సొసైటీ కోశాధికారి యలమంచిలి అనంతకుమారి మాట్లాడుతూ విద్యార్థినులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి పోటీ ప్రపంచానికి ధీటుగా ముందుకు సాగిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్‌రావు, సైన్స్ విభాగాధిపతి కె.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వై.అనంతకుమారి, డాక్టర్ పి.జయంతిని సత్కరించారు.

**గీతాంజలి హైస్కూల్లో..**

స్థానిక రామిరెడ్డి నగర్‌లోని గీతాంజలి హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ షేక్.హుస్సేన్ మాస్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం షేక్. షంషాద్‌భాను పాల్గొన్నారు.




చలపతిలో...



కన్న స్కూల్లో...




సెయింట్ ఆన్స్‌లో...





సుమేధాలో...



విజ్ఞాన్‌లో...

# ప్రోత్సాహకాలు లేకుండా వృద్ధి సాధ్యమేనా?

అన్ని రంగాల్లో 15 శాతం వృద్ధి రేటు సాధించే లక్ష్యంతో నూతనంగా నిర్దేశించుకున్న విజన్-2047 ప్రణాళికల అమలుకు జిల్లా స్థాయిలో ప్రణాళికలను అధికారులు రూపొందిస్తున్నారు. ఇప్పటికే మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఈ ప్రణాళికను అధికారులు రూపొందించారు. ఇదే ప్రణాళికను ఆమోదించిన ఉన్నతాధికారులు అన్ని నియోజకవర్గాలకు ఇదే రీతిలో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రణాళికల రూపకల్పనలో నియోజకవర్గం స్థాయి అధికారులు నిమగ్నం అయ్యారు. ఇప్పటికే విజన్ -2047 ప్రణాళిక జిల్లా స్థాయిలో ముసాయిదా డాక్యుమెంట్స్ కూడా రూపొందించి ప్రభుత్వానికి పంపారు. ఈ ముసాయిదా పరిశీలించిన ఉన్నతాధికారులు నియోజకవర్గం స్థాయిలో విజన్-2047 డాక్యుమెంట్ల రూపకల్పనకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో గత పదేళ్లుగా వ్యవసాయ తిరోగమన దిశలో ఉంది. 2013 నాటికి ఉమ్మడి జిల్లాలో 15 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా ప్రస్తుతం 10 లక్షల కన్నా తక్కువ విస్తీర్ణంలోనే సాగు చేస్తున్నారు. దీంతో వ్యవసాయ రంగం నుంచి 15 శాతం వృద్ధి ఏటా ఎలా సాధిస్తారన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఇప్పటి వరకు ఏటా జిల్లాలో వివిధ రంగాలలో వస్తున్న ఆదాయంలో అధికంగా సేవా రంగం ద్వారానే వస్తున్నట్టు అధికారులు అంచనా వేశారు. జిల్లాలో గత పదేళ్ల కాలంలో పారిశ్రామికీకరణ ఏమాత్రం వృద్ధి సాధించలేదు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయం, అనుబంధ రంగాల నుంచి 16.89 శాతం, పరిశ్రమల నుంచి 24.77, సర్వీసు రంగం నుంచి 58.34 శాతం వృద్ధి ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. రాబోయే ఐదేళ్లలో మూడు ప్రధాన రంగాల్లో 100 శాతం వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలన్న



ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అధికారులు స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేశారు. స్థూల జాతీయ ఉత్పత్తిలో వ్యవసాయం, అనుబంధ రంగాల ద్వారా ప్రతి ఏటా 9 నుంచి 11 శాతం వరకు పురోగతి సాధించగలమని నిర్ధారించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పట్టుపరిశ్రమలు, పశుపోషణ, మత్స్య, ఆక్వా



వీక్షణం

రంగాల ద్వారా ఈ పురోగతి సాధ్యం అవుతుందని డాక్యుమెంటేషన్‌లో పేర్కొన్నారు. మైనింగ్ క్వారీయింగ్ ద్వారా ఏటా 12 శాతం, వస్తువుల తయారీ రంగంలో 13 నుంచి 14 శాతం, విద్యుత్,గ్యాస్, నీటి సరఫరాలో 10 శాతం, నిర్మాణ రంగంలో 18 శాతం, పరిశ్రమలకు సంబంధించి 15 శాతం, రైల్వే ద్వారా 11 శాతం, రవాణా రంగంలో 14 శాతం, కమ్యూనికేషన్‌ల ద్వారా 15 శాతం, బ్యాకింగ్, పెట్టుబడుల రంగంలో 14, రియల్ ఎస్టేట్ రంగంలో 20 శాతం, పరిపాలన రంగంలో 18, ఇతర రంగాల నుంచి 16.65 శాతం, సేవా రంగం నుంచి 16.65 శాతం వృద్ధి సాదించగలమని అంచనా వేశారు.

పన్నుల వసూళ్లకు సంబంధించి ప్రస్తుతం ఉన్న 9.53 శాతం నుంచి 15.69 శాతం పురోగతి వుంటుందని అంచనా వేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి. జనభా పెరుగుదల మాత్రం స్వల్పంగా ఉంటుందని, తలసరి ఆదాయం గరిష్టంగా ఐదేళ్ల లో 15.49 శాతం ఉంటుందని అంచనా వేశారు. రాజధాని జిల్లా కావడంతో ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్‌కు భూముల బదలాయింపు జోరుగా సాగుతోంది. వ్యవసాయ భూములను వ్యవసాయేతర రంగాలకు మళ్లించడం వల్ల ఇతర రంగాల ద్వారా వచ్చే ఆదాయం అంతా సేవా రంగం రూపంలో ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు ప్రతి ఏటా క్షీణిస్తోంది. కాగితాల్లో గణాంకాలు చెప్పుకోవడానికి గొప్పగా ఉన్నా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. భూ యజమానులు ఎక్కువ మంది సాగుకు దూరం అవుతుండగా సాగులో కౌలు రైతులే కీలక భూమిక పోషిస్తున్నారు. వారికి ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సహాకాలు లేవు. ఉత్పత్తులు చేతికి వచ్చే సమయానికి ధరలు తగ్గిపోవడం, ఉత్పత్తులన్నీ రైతుల నుంచి దళారీల చేతుల్లోకి వెళ్లిన తరువాత ధరలు పెరగడం పరిపాటిగా మారింది. సాగు విస్తీర్ణం తగ్గడం వల్ల వృద్ధి రేటు పెరుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అధికారులు అంతర్గతంగా అంగీకరిస్తున్నారు. వ్యవసాయ రంగంలో ఏటా 15 శాతం వృద్ధి సాధించడానికి రైతులకు ప్రోత్సహకాలు, గిట్టుబాటు ధరల కల్పన, కనీస మద్దతు ధరకు సకాలంలో కొనుగోలు, ప్రకృతి వైపరిత్యాల బారిన పడితే తక్షణ సాయం,ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సహకాలు అందించగలిగితే వృద్ధి రేటు కొంత వరకు మెరుగుపడుతుందని వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

- (ఎ.వి.డి.శర్మ)